# తపస్వి - క్రీడా/సినిమా

తెలుగు దినపత్రిక

( టీ మీడియా అనుబంధం )

2026 సెప్టెంబర్ 26


# మరి శ్రేయాస్ సేన గోల్డ్ పట్టేదెలా..?







ఆసియా క్రీడల్లో భారత మహిళల క్రికెట్ జట్టు అద్భుతమైన ప్రదర్శనతో స్వర్ణ పతకం సాధించి దేశానికి గర్వకారణంగా నిలిచింది. ఈ విజయం భారత పురుషుల క్రికెట్ జట్టుపై అంచనాలను భారీ గా పెంచింది. పురుషుల జట్టు కూడా గోల్డ్ మెడల్ సాధించాలని యావత్ దేశం ఆశిస్తోంది. అయితే, ఈ స్వర్ణ పతక లక్ష్యాన్ని చేరుకోవడానికి టీమ్ ఇండియా అనేక సవాళ్లను ఎదుర్కొని, పకడ్బందీ ప్రణాళికతో ముందుకు సాగాలి.

ఇటీవల కాలంలో టీమ్ ఇండియా విజయాల బాట పట్టింది. ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనల్లో ఎదురైన పరాజయాల తర్వాత, జింబాబ్వేపై మూడు, ఆఫ్ఘనిస్తాన్‌పై మూడు విజయాలు, ఆపై జపాన్‌తో ఏకైక టీ20 మ్యాచ్‌లో విజయం సాధించి వరుసగా ఏడు విజయాలను నమోదు చేసింది. ఈ విజయ పరంపర ఆత్మవిశ్వాసాన్ని పెంచినప్పటికీ, జపాన్‌తో జరిగిన మ్యాచ్ టీమ్ ఇండియాకు ఒక ముఖ్యమైన హెచ్చరికగా మారింది. జపాన్‌ను తక్కువ అంచనా వేసి, సరైన ప్రాక్టీస్ లేకుండా బరిలోకి దిగినట్లు నెటిజన్లు అభిప్రాయపడ్డారు. ఇది భవిష్యత్ మ్యాచ్‌లలో జట్టు తమకు ఎదురయ్యే ప్రత్యర్థులపై మరింత అప్రమత్తంగా ఉండాలనే సందేశాన్నిచ్చింది.

# రోహిత్‌తో నా రిలేషన్ ఇప్పటిది కాదు



టీమిండియా సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీపై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ బిగ్ స్టేట్‌మెంట్ ఇచ్చాడు. మరో మూడు రోజుల్లో భారత జట్టు వన్డే యాక్షన్ మోడ్‌లోకి దిగనున్న నేపథ్యంలో అతడు ఈ వ్యాఖ్యలు చేయడం క్రీడావర్గాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సీనియర్లిద్దరూ 2027 వన్డే ప్రపంచ కప్ ప్రణాళికల్లో భాగమేనని, వాళ్లకు బోర్డు నుంచి మద్దతు కూడా ఉందని అన్నాడు. కానీ, అందుకు ఓ కండిషన్ ఉందని చెప్పాడు. స్వదేశంలో వెస్టిండీస్‌తో వన్డే సిరీస్ ప్రారంభం నేపథ్యంలో గంభీర్ రీసెంట్ గా ఓ స్పోర్ట్స్ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్నాడు. అందులో ఈ కీలక వ్యాఖ్యలు చేశాడు.

## వాళ్లిద్దరి మద్దతు అద్భుతం

జట్టులో రోహిత్ – విరాట్ లాంటి సీనియర్లు తోడుగా ఉండటం కెప్టెన్‌గా గిల్ అదృష్టం అని అన్నాడు. మైదానంలో, బాహ్యంగా కూడా తనకు సహాయం చేయడానికి ఈ ఇద్దరూ ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని చెప్పాడు. వాళ్లిద్దరూ నిలకడగా రాణిస్తే, జట్టులో స్థానానికి ఢోకా ఉండదని గంభీర్ ధీమా వ్యక్తం చేశాడు.

> “ రోహిత్ వంటి సీనియర్ ఆటగాడు కొంతకాలం జట్టుకు నాయకత్వం వహించాడు. ఆ తర్వాత కొత్త వ్యక్తి కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టినప్పుడు, కోచ్‌గా మీరు అనుసరించే విధానం, వ్యూహాలు లేదా జట్టు ఎంపికలో ఏమైనా మార్పు ఉంటుందా? అనే ప్రశ్నకు గంభీర్ రిప్లై ఆకట్టుకుంటుంది.




# ఐపీఎల్ 2027 వేలానికి వేదిక ఖరారు




2027 ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) పై కీలక అప్‌డేట్ వచ్చింది. వచ్చే సీజన్ కోసం వేలం ఎక్కడ జరుగుతుందనే కొద్ది రోజులుగా కన్ఫ్యూజన్ నెలకొంది. గతంలోలా విదేశాల్లో ఉంటుందని వార్తలు రాగా, అందుకు ఫ్రాంచైజీలు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు తెలిసింది. కానీ, తాజాగా దీనిపై క్లారిటీ వచ్చేసింది. బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా అదిరే అప్‌డేట్ షేర్ చేసుకున్నారు. ఈసారి భారత్‌లోనే ఐపీఎల్ వేలం ఉంటుందని స్పష్టం చేశారు.

గత మూడుసార్లు విదేశాల్లోనే జరిగిన ఐపీఎల్ వేలం ఈసారి భారత్‌లోనే జరగనుందని క్లారిటీ వచ్చేసింది. ఈ కార్యక్రమాన్ని గోవాలో నిర్వహించనున్నట్లు సైకియా తాజాగా తెలిపారు. గతంలో మూడుసార్లు ఐపీఎల్ వేలం ప్రక్రియను విదేశాల్లో నిర్వహించాము. అయితే ఈసారి మొత్తం ఫ్రాంచైజీల అభ్యర్థనను పరిగణలోకి తీసుకొని గోవా వేదికగా నిర్వహించనున్నట్లు నిర్ణయం తీసుకున్నాం.

